


# 'తంబు'

ప్రభావాడి బారసాల రోజున పెట్టిన పేరేమిటో గాని అందరూ వాడిని పొంబం" అనే పిలుస్తారు. (పిలవగానే వోయ్ అని వాడు అంటాడు )

నిజం చెప్పాలంటే వాడి మొహంలో సగం భాగం వాడి నోరే ఆక్రమించి ఉంటుంది. మిగిలిన సగంలో ముక్కూ, కళ్ళూ మొదలైనవి సర్దుబాటు అవడానికి పోటీ పడ్డట్టు ఉంటాయి. రంగు సంగతి మాత్రం అడక్కండి మరి.

అదీకాక అస్తమానం నవ్వుతూనే ఉంటాడు. నవ్వినా నవ్వకపోయినా కొట్టొచ్చేటట్టు కనిపించే 'ఎదర పళ్ళు' వాడిలో ప్రత్యేకత.

ఈమాత్రం కొండ గుర్తులు తెలిసినవాళ్ళు పొంబాన్ని సులభంగా గుర్తుపట్టేయొచ్చు.

పోలిక పట్టినవాళ్ళు కూడా పనున్నట్టు పారిపోతారు అప్పుడప్పుడు. అంటే పరిచయం లేకా కాదు, పలకరించడానికి మొహమాటపడీ కాదు.

అసలు సంగతి ఏమిటంటే పొంబం నోరు విప్పి మాట్లాడ్డం మొదలుపెడితే ఎదుట మనిషి తడిసిపోతాడు. తప్పించుకోవాలంటే ఇటు కేసి తిరిగి మాట్లాడాలి. అయినా వీపు తడిసిపోతుంది. అంతగా మాట్లాడక తప్పని పరిస్థితి వస్తే గొడుగు వేసుకోవాలి. లేకపోతే వాడు మాట్లాడేటప్పుడు 'ఫౌంటెన్' లాగ తుంపర్లు పడుతూ ఉంటాయి.

అందుకనే వాడికి ఆడువాళ్ళు '[illegible] పవనం' అని పేరు పెట్టారు — కానీ ప్రచారంలోకి రాలేదు.


అయినా వాడితో మాట్లాడ్డానికి (కాస్త దూరంలో మసలుతూ) నాకు సరదాగా ఉంటుంది.

ఏమీ తోచక 'పొంబం' ఏమి చేస్తున్నాడో చూద్దామని బయల్దేరాను.

నన్ను చూడగానే ఒక్కసారి పాల తప్పేలా కింద పడ్డట్టు నవ్వాడు (అది వాడి పలకరించడం సొగసు )

—40 వ పేజీ చూడండి







## పుష్పము మీ అదృష్టం చెప్పగలదు

మీ భవిష్యత్తులో ఏమి జరుగబోవుసదిన్నీ,మీ సరియైన చర్యను గురించిన్నీ మీరు తెలుసుకొనగోరినట్లయితే ఒక పోస్టుకార్డుపైన మీకు ఇష్టమగు ఒక పుష్పము పేరున్నూ, మీరు వ్రాయు తేదీ, వేళవివరములున్నూ, మీ సరియైన చిరునామాయున్నూ వెంటనే వ్రాసిపంపండి జ్యోతిశశాస్త్రములోని రహస్య గణితము మూలముగా మేము గుణించి, మీరు కార్డు వ్రాసినతేదీ లగాయతు 12 మాసములలోను మీయొక్క అదృష్టము, లాభనష్టములు, జీవిత మార్గము,ఏ వ్యవహారములో మీకు జయము కలుగునో, ఉద్యోగం విషయంలో మంచిచెడ్డలు,మార్పులు,ఆరోగ్యవిషయము, పరదేశగమనము, తీర్థయాత్రలు, వివాహము, స్త్రీసుఖము, సంతానము, నిధినిక్షేపములు, లాటరీ, అకస్మాద్ద్రవ్యలాభము మొదలగువానిని గురించి స్పష్టముగా మాసవారీగా వ్రాసి రు 1 25న పైలకు మాత్రము వి పి గా పంపగలము (వి పి ఛార్జీలు ప్రత్యేకం) దుష్టగ్రహములేవైనా ఉన్నయెడల శాంతిచేయు విధానం కూడా తెలుపగలము వివరములు మా పూచీపైనపంపబడును మేము పంపిన భోగట్టా మీకు తృప్తిగా లేనిఎడల పైకము వాపసు చేయబడును ఒకసారి పరీక్షించండి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయండి

**Pt Dev Dutt Shastri, Raj Jyothishi (W P) JULLUNDUR CITY**





## ఆహార లోటువల్ల మీరు నీరసించిపోతున్నారా?

## ఆల్బో.సాంగ్ సేవించండి

దివ్యమైనది మరియు సామాన్య పోషక ఆహారమును పొదుపుగాను వైజ్ఞానికంగాను బలపరచును

టీ, కాఫి పాలు, గంజి, పళ్ల రసం మొదలైనవాటితో కలిపితే ప్రీతైన రుచిగలది అల్బో సాంగ్ శిశువులకు, ఎదిగే పిల్లలకు చంటి బిడ్డ తల్లులకు, మెదడునుపయోగించే పనివారికి వృద్ధులకు బలహీనతకు, రక్తహీనతకు మరియు రోగ విముక్తులై కోలుకుంటున్న వారికి దివ్యమైనబలవర్ధక ఆహారము.




పౌడర్‌గాను, బిళ్లలుగాను దొరుకు చున్నది.

**జె అండ్ జె డిషేన్**

హైదరాబాద్


# సాంబం కథ

20-వ పేజీ తరువాయి

"ఏంరోయి బాగున్నావా ?" అనడిగాను

"ఆ" అంటాడేమో అనుకున్నా మామూలుగా. కానీ వినిపించిందేమిటంటే "సా రీ గా మా"

ఉలిక్కిపడ్డా నొక్కసారి

"పా దా నీ సా" అని పాడటం మొదలు పెట్టాడు కళ్ళు మూసుకుని నోరు తెరిచి

నాకు దాహం వేసింది

"నీకు నామీద కోపం వస్తే తిట్టు, లేకపోతే కొట్టు, అంతేకాని పాట మాత్రం పాడొద్దురా" అని కాళ్లా వేళ్లా పడి బ్రతిమాలాను

లాభం లేకపోయింది

"సానిదాపామాగారిసా " అంటూ మెట్లు దిగడం మొదలుపెట్టాడు

నాకేదో అనుమానం వచ్చింది అందుకనే లడిగాను "ఇంతవరకూ బాగానే ఉన్నావు కదురా ? ఇంతలోనే "

నా నోరు మూసేసి వాడి స్వంత నోరు మూడంగుళాల వ్యాసార్ధంలో తెరచి 'ఆ '' అని రాగం మొదలుపెట్టాడు

ఏంచెయ్యాలో తోచక "గాడిద లొస్తాయేమోని అన్నాను పాత విట్టు పైకి తీస్తూ

"వేరే గాడిద ఎందుకు" అన్నాడు నాకేసి చూసి (తను మహా కొత్త విట్టు వేసి నట్టు)

నవ్వకపోతే చిన్నబుచ్చుకుంటాడని లాంఛనంగా నవ్వాను

దాంతో వాడు మరీ రెచ్చిపోయాడు

"సరిగమపదనిస, సనిదపమగరిస" అని వెనక్కి ముందుకి ఊగిపోడం మొదలుపెట్టాడు

నాకు కళ్ళు తిరిగాయి కాసిని మంచినీళ్ళు తాగాను కొంచెం గుణమిచ్చింది

"ఎందుకురా నన్ను బాధపెడతావు లస లు సంగతి ఏమిటి ?" అనడిగాను ఏలాగో ఓలాగ ని ఱక చేసుకుని

"సనిదపమ, నిసదపమ, దపమ దపమ, పదమ "

"ఎవరైనా ప్రేమించావా ? ఏమిటి నీబాధ?" అనడిగేశాను

"పదమ, పదమ, పదమ " అని గాడిపడిన గ్రామఫోను రికార్డులా పాట సాగించాడు

"ఎవర్ని పద్మనా ?" అనడిగాను గత ఎదు వారాలుగా వాడి హృదయ వాతావరణం తెలుసు కాబట్టి

"పద కాదు" అని నాలిక్కరుచుకుని "అల వాటులో పొరపాటుయింది పద్మని కాదు మరే కాంతాన్ని" అని గబుక్కుని ఏదో జ్ఞాపకం వచ్చిన వాడిలాగ కిటికీలోంచి పక్కింట్లోకి చూడ్డం మొదలుపెట్టాడు

ఇంతట్లో పక్కింట్లోంచి హార్మనీ వాయిద్యం మొదలయ్యింది

సాంబం నా చెయ్యి పుచ్చుకుని గట్టిగా నొక్కేశాడు ఆవేశంలో

**"ఆ అమ్మాయే సూరేకాంతం !!!" అన్నాడు హాటల్లో అరువు పెట్టినంత ఆనందంతో**

జాలిగా "ఆవా" అన్నాను.

"సారిగామా" అని అక్కడ్నించి హార్మణితో కక్షి చెయ్యబడ్డ గాత్రం ఆరంభమైంది

నాకు ఉన్నట్టుండి 'చెవుడు' వచ్చినా బాగుండు ననిపించింది

నేను పారిపోదా మనుకున్నా, కానీ నా చెయ్యి వాడి చేతిలో ఉండిపోయింది

"స్స్ర్రి గ్గ మ్మ ప్ప ద్ద న్ని స్స" అని స్వంతంగా సంగీత సాహసం చెయ్య నారంభించాడు కాస్సేపటికి వాడే కోలుకున్నాడు

కోలుకున్నట్టు దాఖలాగా కాబోలు "సస రిరి గగ మమ పప దద నిని సస" అన్నాడు

ఆవేశంలో 'నత్తి' వచ్చిందేమో అనుకున్నాను

"కాదు ఇవి జంట స్వరాలు నేనూ నా నూరే కాంతం కంబైన్డుగా కలిసి జంటగా పాడుకుంటాం' అన్నాడు

"ఈ నూరేకాంతాన్నా, నువ్వు ప్రేమించావు" అనడిగాను తాపీగా

"మరే ! నా హృదయంలో ప్రేమ చిక్కగా తోడుకొంది" అన్నాడు నూరేకాంతం సంగీతంలో సోలిపోతూ

"అయితే నువ్వెందుకు, సంగీత పరిశ్రమ చెయ్యడం" అనడిగాను భయపడుతూనే

"అందుకనే నేను నేర్చుకుంటున్నా ! ఆ అమ్మాయి సంగీతం అంటే చెవి కోసుకుంటుందట" అన్నాడు నిండు హృదయంతో ఆవకాయ జాడీలా మొహం పెట్టి

"కానీ, నీ సంగీతం ఎంటే పీక లెగ్గోసుకుంటుం దేమో !" అని సందేహం వెలిబుచ్చాను

నా మాటలు విననట్టు ఇంకా ఆవకాయ జాడీ మొహంతోనే ఉన్నాడు

"నేను మంచి సంగీత విద్వాంసుణ్ణయిపోతేనా నూరేకాంతం నన్ను అప్పుడు చచ్చినట్టు ప్రేమి స్తుంది" అని వాడు పైకి అనేశాడు అనుకో కుండానే

అష్టగ్రహకూటమి తాలూకు ప్రళయం అప్పుడు రానందుకు, వస్తే తో సహా త్వరలో వస్తోం దనుకోడానికి ఇదో తోకచుక్కలాగ కన్పిం చింది నాకు

"అవును నేనుకూడ సుగ్రీవుడిగారి దగ్గరే సంగీతం నేర్చుకుంటా" అన్నాడు ఒక్కసారి ఎగిరి గంతేసి

"ఎవరా సుగ్రీవుడు ? ఏవా కథ ?" అని నేను అడిగేలోపునే చెప్పేశాడు ఆయన 'నూరేకాంతానికి పాఠంచెప్పే సంగీతం మాస్టారని'

ఆలశ్యంచేస్తే వర్జ్యం వస్తుందని అర్జం టుగా బయల్దేరి రూముకి తాళం నొక్కేశాడు నన్ను లోపల పెట్టేసి

"బాబోయ్ !బాబోయ్ !" అని కాసేపు బతి మాలాక తిరిగొచ్చి తాళం తియ్యబోయాడు కానీ తాళంచెవి రూములోనే ఉందట

హోలిలాన్ని నన్ను వెదికిమ్మన్నాడు నాద బ్రహ్మ ఫోటో వెనకాల ఉంటే తీసి ఇచ్చాను కిటికీలోంచి

అయినా తాళం తియ్యడానికి చాలా కష్ట పడ్డాడు మొత్తానికి ఎలాగో తీశాడు.

నాకు విసుగేసి "ఏంతాళంరా ఇది ?" అని కొప్పడ్డాను

"ఇది ఆదితాళం" అన్నాడు పరధ్యాన్నంగా

నాకు వళ్ళుమండి ఇంటికొచ్చేశా

మర్నాడు సాయంత్రం సాంబం నా దగ్గరికి వచ్చాడు వాడ్ని చూడగానే ఆశ్చర్యపోక తప్పలేదు వేషం పూర్తిగా మార్చేశాడు ఖద్దరు చొక్కా వేసుకుని ఎంచ కట్టుకున్నాడు దిష్టి తగల కుండా కాబోలు బొట్టు కూడా పెట్టుకున్నాడు

నాకు సిగ్గేసి తలుపులు మూసేశాను "ఎవ రైనా చూస్తే నవ్విపోతారని" నచ్చచెప్పాను

లాభం లేకపోయింది

"కావలిస్తే నా బట్ట లిస్తాను ఆ వేషం తీసెయ్యి" మని బతిమాలాను

ఆఖరికి బాధగా బరువుగా "సాంబం" అన్నాను

"ఇకమీదట నా పేరు బాలసాంబం హా ! హా !" అని తాళయుక్తంగా నవ్వాడు

"బాలమురళి, బాలసుబ్రహ్మణ్యంల్లాగ ఒకా నొకరోజు ఈ బాలసాంబం కూడ గొప్ప పాటగా డయిపోతాడు కానీ బట్టలు మార్చుకోమ్మా చిట్టి వెధవా" అని చివాట్లేసి బుజ్జగించాను

"మాటిమాటికీ నన్నిలా అంటే వెళ్ళిపోతా"నని బెదిరించాడు

ఏంచెయ్యాలో తోచలేదు

"ఇంతకీ నేను ఎలా ఉన్నాను ?" అనడిగాడ తమాషాగా ఫోజుపెట్టి

"తుంబురుడి పోలికలు కనిపిస్తున్నాయి తప్ప కుండా గొప్పవాడి వవుతావు" అని మెచ్చుకున్నాను పోనీ అలాగ అంటే అయినా బట్టలు మార్చు కుంటాడని

అంతరార్థం తెలియక అవును కాబో లను కున్నాడు

"తాన్‌సేన్ సినిమాకి తీసుకెళ్తారా" అన్నాడు బస్ అయిపోయి

సరే అన్నాను వెళ్ళాం

గుర్రు పెట్టడం మొదలుపెట్టాడు నన్ను నిద్రపోనియ్యకుండా

సినిమా ఐపోయింది

"ఇప్పుడు మళ్ళీ అంత దూరం ఎందుకు? మా రూంలో పడుకుందువుగాని రా" అని వాళ్ళ రూంకి లాక్కుపోయాడు

ఎలకలో, నల్లులో తెలియలేదు కాని నాకు నిద్ర పట్టలేదు.

ఇంతలో ఎక్కడో కోళ్ళు 'కొక్కొరోకో' అన్నాయి


సాంబం ఉలిక్కిపడి లేచాడు ఎప్పుడూ లేంది లంక పుగాకు చుట్ట వెలిగించాడు నాకు నోట మాట రాలేదు అలాగే ఉండిపోయాను

మొహం కడుక్కొచ్చి, పాలల్లో మిరియాల పొడి కాబోలు కలుపుకుని జలపాతంలాగ చప్పుడు చేస్తూ తాగేశాడు

గట్టిగా ఊపిరి పీల్చాడు యోగాభ్యాసం చేస్తు న్నాడేమో అనుకున్నాను

"ఓం" అని ఓంకారం మొదలుపెట్టాడు సైరన్‌లాగ.


"హిస్ మాస్టర్స్ వాయిస్"
**H. M V.**
క్రొత్తమోడలు రేడియోలు
పనిచేయుటలోను, శ్రావ్యములోను
శ్రేష్ఠమైనవి
"లిటిల్ నిప్పర్" AC/DC
మోడలు–5270 ధర రు 250/-
"7 ట్రాన్సిస్టర్ - కాస్మోపాలిటన్"
మోడలు–5760 ధర రు 350/-
"8 ట్రాన్సిస్టర్ - ఫైర్‌బర్డు"
మోడలు–5761 ధర రు 475/-
(ఎక్సైజు, స్థానికపన్నులు అదనం)
అనేకరకాల రేడియోలు, స్పేర్‌పార్టులు లభించును
**మాధవ & కో,**
పార్కురోడ్ . విజయవాడ-1



కీళ్ల వాతము వాతపునొప్పులు
కండరపు పట్టు అలసట
మూలంగా కలిగే బాధలకు
స్లోఅన్స్ లినిమెంట్ ఉపయో
గించండి స్లోఅన్స్ మీ నొప్పి
ను తక్షణం దూరంచేస్తుంది.

వార్నర్ లాంబర్ట్
ఫార్మస్యూటికల్ కంపెని
(పరిమితబాధ్యతగల యు ఎస్ ఎ లో స్థాపితము)

TEL

# సాంబం కథ

కార్మికులు లేచి చెమట తుడుస్తూ, యజమానుల కర్కశ ఇనప హస్తాల్లో నలిగిపోడానికి మందలు మందలుగా వెళ్లిపోయారు

ఎదురింట్లో చంటిపిల్లాడు 'కేర్' మన్నాడు హనుమాయమ్మగారు మనవడికి విభూది రాశారు

ఇంటివాళ్ల బామ్మగారు ఆంజనేయ దండకం చదువుకుంది

సాంబం శాంతించాడు ఓంకారం పూర్తయింది

జోగులమ్మగారు "హమ్మయ్య" అనే కాకుండా ఎందుకైనా మంచిది తెల్లారాక అల్లప్పచ్చడి చెయ్యాలి" అని కూడ అనుకున్నారు

రాగాలాపన ప్రారంభించాడు సాంబం

జనన మరణ రిజిస్ట్రారుగారి ఆఫీసులో పని చేస్తున్న వరాహ నరసింహమూర్తి వెనక వీధిలో కాపుర ముంటున్నా కూడా, నిద్రలేచి పని తగిలించుకున్నాడు

సాంబం మాత్రం సంగీతం మానలేదు చుట్టుపక్కల వాళ్లంతా లేచిపోయారు కిటికీల్లోంచి ఇటుపక్క చూడ్డం మొదలుపెట్టారు

సూర్యుడికి కూడ సరదావేసి ఆకాశంలోకి లేచి వచ్చాడు

సూర్యభగవానుడికి నమస్కరించి, సుగ్రీవుడిగారి బొమ్మ కళ్ల కద్దుకుని, సంగీత సాధనా సమాధిలోంచి లేచాడు సాంబం

కానీ నేను అప్పటికే స్పృహతప్పి పడిపోయినట్టు జ్ఞాపకం

ఇంతలో "ఈవాళ నాకు సుదినం" అన్నాడు సాంబం

ప్రాణంమీద తీపికొద్దీ "అవును మరే!" అని ఒప్పేసుకున్నాను లేకపోతే మళ్లీ పాడతాడని భయం కూడ వేసింది

"సాయంత్రం మా గురువుగారి గానకచేరీ ఉంది తప్పక వెళ్దాం" అన్నాడు

తప్పించుకోడానికి వీల్లేకపోతే కనీసం ఆత్మహత్య అయినా చేసుకుందామనే నిర్ణయానికొచ్చాను

అయినా ఫలితం శూన్యం సాంబం వచ్చి నన్ను లాక్కుపోయాడు

మేం వెళ్లేసరికి కచేరీ మొదలు అవుతూఉంది

ప్రక్క వాయిద్యగాళ్లు శ్రుతులు సరిచేసుకుంటున్నారు "హే హే హ్హే హ్హే" అని సుగ్రీవుడుగారు గొంతు సవరించుకున్నారు ఉన్నట్టుండి అందరూ ఉలిక్కిపడేలాగ "వాతాపి గణపతిం భజే" మొదలుపెట్టారు ప్రక్కవాయిద్యాలు అందుకున్నాయి

మధ్యలో రాగాలాపన చేస్తూ, మొగ్గ లేసినంత పని చేశారు సుగ్రీవుడుగారు ప్రక్క వాద్యాలు వీలైనంత దోహదం చేసాయి

కానీ ఆయన చంటి పిల్లాడిలాగ గుక్క పట్టేశాడు రాగాలాపన కొనసాగిస్తూ,

సకల ప్రాణులూ స్తంభించిపోయాయి కాస్సేపటికి ఆయనకి అందరిమీద జాలి వేసింది

రాగాలాపన మానేసి "తదరిన " అని మొదలు పెట్టారు తరువాత ఆయనకే విసుగేసింది కాబోలు ప్లేటు మార్చేశాడు

ముందు కూర్చున్న మొదలియార్‌గారు 'వహ్వా' "సెభాష్" అని ఎరుసగా మెచ్చుకున్నారు

"మనసు నిలువ శక్తిలేకపోతే" అని మరో కీర్తన మొదలుపెట్టిన సుగ్రీవుడు గారు, మరో చరణంలో—

"సోమిదమ్మ సొగసుకాండ్ర కోరితే !
సోమయాజి స్వర్గార్హు డెట్లేను ?
సోమిదమ్మ
దని దద నీని దసరి దద నిని"

అని స్వరాలు వేస్తూ ఉక్కిరిబిక్కిరి అయిపోయారు

ఆయన అవస్థ చూడలేక ప్రక్కనే కూర్చుని తంబూరా శ్రుతి వేస్తున్న సూరేకాంతం కళ్లు మూసుకుంది

బందరు బజార్లో ఓ వ్యక్తి ఏవో అభ్యంతరకరమైన కాయితాలు పంచిపెడ్తున్నాడని పోలీసు పట్టుకొన్నాడు. తీరా చూస్తే అవి తెల్ల కాగితాలు.

"ఏ ఎటిదంతా" దబాయిస్తూ అడిగాడు పోలీసు

"నీకు తెలియక పోయినా ప్రజలందరికీ తెలుసులే ఇదేమిటో" తెల్ల కాగితాలు చూపిస్తూ చిరునవ్వు నవ్వాడా వ్యక్తి

కుటుంబరావు, (కూనవరపూడి)

తన్మయత్వంలో తనుగూడ అలాగే చెయ్యాలనుకుని సాంబం కూడ కళ్లు మూసుకున్నాడు

తర్వాత సుగ్రీవుడుగారు పంచరత్నాలు, నవగ్రహకీర్తన పాడి ఆయాసపడుతూ స్టేజి అంతా దున్నేశారు ఆయన చమటోడ్చి అంత కష్టపడినందుకు జనం చప్పట్లు కొట్టేశారు

పట్ట పగ్గాలులేక సుగ్రీవుడుగారు "ఎల్లగాను రామభజన" అని రాగం, తానం, పల్లవిలో రాగం దగ్గర కొచ్చారు

అప్పటిదాక పక్కలాగ కాచుక్కూర్చున్న ఫిడేలు ఆసామీ వెంటనే తన అక్కసు అంతా వెళ్లబుచ్చుకున్నాడు

"జనం మెచ్చుకునేలోపులో సుగ్రీవుడుగారు "తోం ! తోం తత్తాన, తోం తత్తాన, తోంతదాన, అనంత తోం అనంతదోం" అని తోమడం మొదలు పెట్టారు

పల్లవి స్వరాలు అయ్యేసరికి ఆయన జరిగి జరిగి స్టేజి అంచు మీదకి వచ్చేసి గరిమనాభి అటూ ఇటూ కాకుండా ఉండబట్టి అంచునే అలాగ ఉండిపోయారు

మృదంగం వాయించే పొట్టి పంతులుగారు తన కసి తీర్చుకోడం ప్రారంభించాడు ముక్తాయింపు అదురుకి గోడమీద పిల్లి వాటంలా ఉన్న సుగ్రీవుడుగారు కింద పడిపోయారు

అంతా కలిసి లేవదీశారు అయినా ఆయన నిరుత్సాహ పడకుండా "చక్కని రాజమార్గ ముండగా" అని మరో కీర్తన మొదలుపెట్టారు ఉండబట్టలేని శ్రోతలు ఇదే సందనుకుని పారిపోయారు తరువాత సుగ్రీవుడుగారు ఒక జావళీ, ఇంకొక అష్టపది పాడి "ఇంతేనా ఇంకా కానుకోండి" అన్నట్టు మధ్యమావతిరాగం అందుకున్నారు కానీ ఆయన శరీరం ఇంక సహకరించలేక పమ్మే చెయ్యా వారంభించింది

కొన ఊపిరితో "పవమాన సుతుడు పట్టు, పాదార విందములకు, నీనామ రూపములకు నిత్య జయ మంగళం" అని మంగళం పట్టేసి బోర్లా పడిపోయారు సుగ్రీవుడుగారు సాంబం కళ్ల నీళ్ళ పెట్టుకున్నాడు

కచేరీ కంచికి మేం ఇంటికి వచ్చేశాం

అమ్మాయి మాత్రం కచేరీ హడావిడి చూసి జడుసుకుంది జ్వరం కూడ వచ్చిందట సుగ్రీవుడుగారికి, ఆయన సంగీతానికి నమస్కారం పెట్టేసి, పత్యం తీసుకుంది

మర్నాటి నుంచి శాస్త్రీయ సంగీతం వదిలేసి లలిత సంగీతం అభ్యసించడం ఆరంభించింది నేను మావాడి దగ్గర కెళ్లేసరికి "సొగసువా వో నీలి మేఘమా " అని పాట ప్రారంభం అయింది ప్రక్క ఇంట్లోంచి అప్పుడప్పుడు శ్రుతి విడిచి సాము చేసినా మొత్తానికి సాఫీగానే సాగిపోయింది

"లలిత సంగీతానికీ జై !!!!" అన్నాడు సాంబం గట్టిగా ఆనంద్ దగ్గరికి పరిగెట్టుకెళ్లి లాల్చీ, పైజమా అరువు తెచ్చుకున్నాడు

జుట్టంతా పైకి దువ్వేసాడు బుర్రని భూమికి సరీ తొంభై డిగ్రీలలో కాకుండా కొంచెం అటూ యిటూ చేస్తూ, వీలయినప్పుడు చిర్నవ్వు నవ్వుతూ అప్పుడప్పుడు చేతు లాడిస్తూ, మాట్లాడ్డం మొదలు పెట్టాడు

"నీలాల నింగిపై చందమామా " అని పాట మొదలుపెట్టాడు కానీ సరసకుదరలేదు పాత సరస మరీ బొత్తిగా పోలిక పట్టలేనంతగా మారిపోయింది ఆవేశపడడం మానేసి ఆలోచించాడు

హాస్పటల్ దగ్గరున్న డాక్టరు డిక్కీగారి దగ్గరికి పరిగెత్తాడు (ఆయనకి లలిత సంగీతంలో అబ్బో ! చాలా పేరుందిట)

పరిస్థితి అంతా అరటిపండు ఒలిచినట్టుగా దాఖలు చేసుకున్నాడు

అనుగ్రహించకపోతే ఆత్మహత్యే చేసుకుంటానన్నాడు తనకి లలితసంగీతం నేర్పి తద్వారా దేశానికి సేవ చెయ్యమని ఇదయ్యాడు

ఆయన చెప్పిన ప్రకారం చినవాల్తేరుకి వెళ్లి అక్కడ ఉన్న 'చందు' అనే భావకవి దగ్గరకెళ్లి పాట ఒకటి రాయించుకొచ్చాడు సాంబం

సాయంత్రం అయ్యేసరికి ఆ పాటని ట్యూన్‌చేసి ఇచ్చారు డాక్టరు డిక్కీ

"సుల్దరీ నా సురేఖా !
నిల్దేను నా డెల్దన్
హృదిలోన ఆ నల్దన్
నా యెదయే మల్దిరమూ ... . మూ . .
నీ వేనా దేవతవూ వూ . వూ .
నేనే నీ భక్తుడను ను ను .
చేసెద నీ భ జ న "

అని పాడి వినిపించాడు సాంబం వెంటనే డాక్టరు డిక్కీ సాంబానికి దండంపెట్టి 'నన్నూ, నా సంగీతాన్నీ చిత్రహింస చెయ్యకు నీకు పుణ్యం ఉంటుంది కావలిస్తే నా పుట్టబోయే అబ్బాయికి నీ పేరు పెట్టుగుంటాను నన్నిలా వదిలెయ్యి" అని విలపించి మొత్తానికి సాంబం గుండె కరిగించి పాడ వని ఒప్పించారు

"చ చ" అనుకుని రూంకి వచ్చాడు సాంబం అయినా "సుల్దరీ—సురేఖా" పాట ఇంకా వాడి చెవులో మారు మ్రోగుతూనే ఉంది

"నేనే నీ భక్తుడను
చేసెద నీ భజన"

"అవును ! భజన ! కవాలి ! కవాలి ! కావాలి!" అని హఠాత్తుగా శివాలయానికి పరిగెత్తాడు

అక్కడ "హ్యాపీ భజన మండలి" వాళ్ళు కూర్చుని భజన చేసుకుంటున్నారు

అదేదో సినిమా వరసలో "ఓ దేవా దీనులను కావరావా" అని పాడుతున్నాడు వాళ్ళ గురువు బీడీ కాల్చుకుంటూ భక్తులంతా అందుకున్నారు

చరణానికీ, చరణానికీ మధ్యలో హార్మణి అతను నాగిన్ మ్యూజిక్ వాయించేశాడు నేనూ ఉన్నా నన్నట్టు డోలక్‌వాడు 'ధన్ ధన్' లాడించాడ

సాంబం భజనలో లీనమయ్యే లోపులో భజన అయిపోయింది బీడీ గురువుని తనకి కూడ పాడటం నేర్పమన్నాడు కొత్త బీడీల కట్ట ఒకటి కొనిచ్చి

"సరే రేపు రా" అన్నాడు బీడీ గురువు కొత్త బీడీ వెలిగించి

మర్నాడు బయల్దేరాడు సాంబం శవం ఎదురయింది శకునంగా "భలే భలే !!" అనుకున్నాడు శవం తీసుకుపోయే సమూహంలో ముందు నుంచుని నిన్నటి బీడీ గురువు భజన బృందం భజన చేస్తున్నారు (కొంచెం నిషాలో కూడ ఉన్నట్టున్నాయి వాలకాలు చూస్తే)

మళ్ళీ రెండోసారిగా "ఛ ఛ" అనుకున్నాడు సాంబం తిన్నగా స్టేషన్ దగ్గర కెళ్ళాడు అక్కడ ఒక గుడ్డివాడు డాల్డా డబ్బామీద తబలా వాయించుకుంటూ పాడుకుంటున్నాడు

తన్మయత చెందిన సాంబం "సంగీతం గొప్పది" అనుకుని రూంకి వచ్చేశాడు

గాయపడిన అతని హృదయానికి సాయపడడానికి కాబోలు పక్కింట్లో హార్మణి 'కీ' యంది

"రావోయి చందమామ "

సాంబం చెవుల తుప్పు రాలిపోయింది అతని హృదయగాయం పోయింది పర్యవసానంగా పది డజన్ల సినిమా పాటల పుస్తకాలు పట్టుకొచ్చాడు, సినిమా సంగీత సాధకం మొదలుపెట్టాడు

రెండు మూడు పాటలు మ్యూజిక్‌తో సహితం నేర్చుకున్నాడు అయినా వాడి హృదయంలో సంగీత పిపాస సశేషంగానే ఉండిపోయింది పెళ్లిళ్ల దగ్గరా, పందిళ్ల దగ్గరా మైక్‌లో వేసే పాటల నిమిత్తం వీధులన్నీ తిరగడం మొదలుపెట్టాడు పావలా, అర్ధణాతో అయినా సరే ప్రతి సినిమాకివెళ్లి ప్రతి పాటతో కలిసి పాడటం నేర్చుకున్నాడు

సూరేకాంతాన్ని ప్రేమించడం మొదలుపెట్టిన రోజున అతను ప్రణయచిహ్నంగా నాటిన ప్రేమ లత రాను రాను వాడిపోయి ఎండిపోయింది

"ఆమధ్య అక్క డెక్కడో సంగీతం సహాయంతో పంటలు విరివిగా పండించారుట అదే నిజమైతే దీనికి అర్థం ఏమిటి ?" అని వాడు ఆలోచించలేదు

అయితే దైవానుగ్రహంవల్ల సాంబం అన్ని వీధులూ తిరగక్కర్లేకుండా వాళ్ళ వీధిలోనే పక్కింటిముందే పందిరి వేశారు

మైక్ పెట్టి రికార్డులు వేయసాగారు

"భలే భలే !!" అనుకున్నాడు సాంబం

"తన సూరేకాంతానికి రాత్రి పెళ్లవుతోందని తెలిస్తే ఎంత బాధపడతాడో" అని నేను చాలా బాధపడ్డాను

"పందిట్లో పెళ్లవుతున్నది " పాట వేశారు. కళ్ళు మూసుకు వింటున్నాడు సాంబం ★

---

# మనము-మన దేహస్థితి

27-వ పేజీ తరువాయి

వెయిను ద్వారా తగిన పరిమాణాల్లో గ్లూకోజు ద్రావణమును ఇవ్వవలసిన అవసరం ఏర్పడవచ్చును అయితే ఇది పరికరములున్న సమర్థమయిన డాక్టర్లు మాత్రమే చేయదగిన పని

బాధా, వికారమూ వాంతీ తగ్గిన 12 గంటల తర్వాత రోగికి పళ్లరసముగాని, గంజిగాని ఇవ్వవచ్చును మరునాటినుంచీ పరిస్థితులనుబట్టీ, రోగి జీర్ణశక్తిని బట్టీ పాలు, ఓవల్టీన్, కోకో మొదలయిన ద్రవాహారములు ఇవ్వవచ్చును తరవాత సూకలజావ వాను రొట్టె, బిస్కట్లు అది యిమిడిన తరవాత క్రమంగా మామూలు భోజనం ఇవ్వవచ్చును కాని, వ్యాధి నయమైన రెండు వారములదాకా మసాలా వస్తువులూ, ఊరగాయలూ, వేపుడు పదార్థములూ మానెయ్యాలి సారాయములు తీసుకోడం, పొగ త్రాగడం నిలిపెయ్యాలి

విషజ్వరములలో ముఖ్యంగా జీర్ణకోశగతమయిన ఇన్‌ఫ్లుయెంజాలో జఠరాశయం ఇన్‌ఫ్లేం అయి, కడుపులో నొప్పి, తీసుకున్నదంతా వెళ్ళిపోవడమూ జరుగుతుంది ఈ స్థితిలోనూ కడుపు కాచడం సోడియం బైకార్బనేట్ నీళ్లూ సహకరిస్తవి కాని, జ్వర కారణమైన క్రిమిదోషం పశించేవరకు జఠరాశయం బాగుపడదు క్రిమిరోగ వైద్యం కేవలం వైద్యుల పని రోగమును నిరూపించి, ఆ రోగకారక క్రిమిని సంహరించగల ఆధునికౌషధములను, వయస్సు, ఇమడడం, దృష్టిలో ఉంచుకుని, ఉపయోగించవలసి ఉంటుంది

దేహాంతర్గతమైన వస్తువులవల్ల ఎల్లర్జీ ఏర్పడి జఠరాశయం చెడ్డప్పుడు చికిత్సా విధానం పైవిధంగానే ఉంటుంది పొరపాటువల్లనో, ఆత్మహత్యాభిలాషవల్లనో, పాషాణం, నవాసాగరం, ద్రావకములు మైలతుత్తంవంటి వస్తువులను కొందరు మ్రింగినప్పుడు ఏర్పడే గేస్ట్రైటిస్ చాలా ప్రమాదకరమైనది. వెంటనే వైద్య సహాయం పొందడం అత్యవసరం ద్రావకములు తీసుకున్నప్పుడు క్షార వస్తువులు ఇవ్వాలి ఏం తీసుకున్నాడో తెలియనప్పుడు వెంటనే కడుపు కడిగి, ఆ నీటిని సిరింజి ద్వారా బయటకు లాగివేయాలి వెయిను ద్వారా ఆహారం పంపి, బాధా నివారణకు మార్ఫియావంటి ఔషధములు వాడవలసి ఉంటుంది కాని, వైద్య సహాయం లభించేదాకా ప్రమాదంలేని తైల ద్రవ్యములు ఇస్తే కడుపులో మ్యూకస్‌పొర కాలి పుండు కాకుండా ఉపకరిస్తుంది ఎనిమిది ఔన్సుల ఆలివ్ ఆయిల్, పాడి చేసిన సీమునస్యం త్రాగిస్తే, కొంత ఉపశాంతి చిక్కుతుంది

క్రిములు నేరుగా కడుపులోకి పోయి బాధ ఏర్పడ్డప్పుడు వైద్యులే చికిత్స చేయాలి పెన్సిలిన్‌వంటి క్రిమి సంహార కౌషధములు, వెయిన్ ద్వారా ఆహారం పంపడం అవసరమౌతుంది

నాగరిక జీవితంలో జఠరాశయం ఇన్‌ఫ్లేం కావడానికి ప్రధాన కారణం ఆల్కహాలున్న పానీయములు కొందరి కిది పడుతుంది కొందరికి పడదు పడని వారు వాటిని సేవించడమే మానివేయాలి పడే వారిలో కూడా కొందరికి అతిగా సేవించినప్పుడు గేస్ట్రైటిస్ ఏర్పడుతుంది పైన సూచించిన పద్ధతులమీదనే చికిత్స ఆధారపడిఉంటుంది గేస్ట్రైటిస్ తీవ్రస్థితి (Acute Stage) ఇక్కడ వివరించాను దీర్ఘస్థితిలోఉండే లక్షణములూ చికిత్సా కూడా వేరుగానే ఉంటవి వాటిని తరవాత వివరిస్తాను. ★